# ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రశాంతంగా యుజి, పిజి పరీక్షలు ప్రారంభం

తేది:04.01.2023

ద్రావిడ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రశాంతంగా యుజి, పిజి రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. వర్శిటీలోని అన్ని విభాగాల్లో స్వయంగా వెళ్ళి పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు, నిర్వహణలను గురించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 650 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు పూర్తిన వెంటనే త్వరితగతిన పరీక్షా ఫలితాలు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య దొరస్వామి, ఆచార్య అక్యుటర్ బాబు, ఆచార్య జె.వి.సత్యవాణి, ఎగ్జామ్స్ డీన్ ఆచార్య అరవింద్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


Room-01
M.Sc-Chemistry




UG SEMESTER END EXAMS-JAN-2022

